సాక్షి
అనంతపురం

శుక్రవారం | 30 | జూన్ | 2023



టన్ను చీనీ రూ.22 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్ట ధర రూ.22 వేలు పలికాయి.



దీర్ఘకాలిక నొప్పి మాయం

సర్వజనాస్పత్రిలోని పాలియేటివ్ కేర్ యూనిట్ సత్ఫలితాలిస్తోంది. దీర్ఘకాలిక నొప్పులను ఇట్టే మాయం చేస్తోంది.

8లో

గరిష్టం/కనిష్టం
35.6°/ 22.4°

జిల్లా అంతటా గురువారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గాలివేగం స్వల్పంగా పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడ్డాయి.

న్యూస్‌రీల్

డీఎంహెచ్‌ఓగా యుగంధర్



అనంతపురం క్రైం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా డాక్టర్ యుగంధర్ (ఎఫ్ఏసీ) నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ వీ రామిరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డీఎంహెచ్‌ఓగా ఉన్న డాక్టర్ వీరబ్బాయి శుక్రవారం(నేడు) పదవీ విరమణ చేయనున్నారు. సాయంత్రం డీఎంహెచ్‌ఓగా డాక్టర్ యుగంధర్ బాధ్యతలు తీసుకోనున్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తులు



రాప్తాడురూరల్: ఇన్‌స్పైర్-24 అవార్డులకు అన్ని పాఠశాలల నుంచి దరఖాస్తు చేసుకునేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరామ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ-ఎంఐఏఎస్ పోర్టల్ ద్వారా జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ, కేజీబీవీ, ఏపీఎంఎస్, ఏపీఆర్ఎస్, ఏపీఎస్‌డబ్ల్యూఎస్, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి నామినేషన్లు పంపేలా చూడాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీ వైఖరులను పెంచే ఇలాంటి పథకాల అమలుపై హెచ్ఎంలు, ఎంఈఓలు, టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలల నుంచి 5, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి రెండు నామినేషన్లు పంపాలని ఆదేశించారు.

జేవీకే కిట్లు వందశాతం పంపిణీ చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరామ్



రాప్తాడురూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక (జేవీకే) కిట్లు వందశాతం పంపిణీ జరగాలని జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరామ్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జేవీకే కిట్లు తమకు అందలేదని ఏ ఒక్కరి నుంచీ ఫిర్యాదు రాకూడదన్నారు. ఎక్కడైనా ఫిర్యాదు వస్తే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తరగతి టీచరు, మండల విద్యాశాఖ అధికారి, సీఆర్పీ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల సంఖ్యకు మించి ఎక్కడైనా కిట్లు ఉంటే అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యేదాకా జాగ్రత్తగా భద్రపరిచి కొత్తగా చేరే విద్యార్థులకు అందజేయాలని సూచించారు. కిట్లు పంపిణీ చేసిన విద్యార్థులతో బయోమెట్రిక్ నమోదు చేయించాలన్నారు. ఎక్కడైనా నాట్‌ఫిట్ షూస్ ఉన్నా, ఇంకా షూ అవసరం ఉన్నా వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తించి జేవీకే కిట్లు విద్యార్థులకు అందేలా చూడాలని ఆదేశించారు.

వైఎస్సార్ ఉచిత పంటల బీమా విడుదల

- చీనీకి అత్యధికంగా రూ.102.64 కోట్లు



అనంతపురం అగ్రికల్చర్: వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద 2022 ఖరీఫ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లా రైతులకు రూ.370.58 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో అనంతపురం జిల్లాకు రూ.212.94 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లాకు రూ.157.64 కోట్లు మంజూరు చేశారు. అనంతపురం జిల్లాకు సంబంధించి పంటకోత ప్రయోగాల ఫలితాల ఆధారంగా పత్తి పంటకు రూ.43.26 కోట్లు మంజూరైంది. వాతావరణ బీమా కింద చీనీ పంటకు అత్యధికంగా రూ.102.64 కోట్లు, వేరుశనగకు రూ.65.61 కోట్లు, టమాట పంటకు రూ.1.44 కోట్లు మంజూరు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి కంది పంటకు రూ.50.40 కోట్లు, చీనీకి రూ.35.16 కోట్లు, వేరుశనగకు రూ.52.70 కోట్లు, టమాటకు రూ.60లక్షలు, ఇతర పంటలకు రూ.18.79 కోట్లు ఇచ్చారు. జాబితాలు జూలై 3వ తేదీ వరకూ ఆర్‌బీకేలో ప్రదర్శిస్తారు. సామాజిక తనిఖీ చేపట్టి రైతుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించి 4వ తేదీ సాయంత్రం లోపు ఆన్‌లైన్ చేస్తామని అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్



అనంతపురంలోని ఈద్గా మైదానంలో ప్రార్థనలకు హాజరైన ముస్లింలకు బక్రీద్ విశిష్టతను వివరిస్తున్న మతపెద్ద

త్యాగానికి ప్రతీక ఈద్ - ఉల్ -జుహా (బక్రీద్) పర్వదినాన్ని జిల్లాలో ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇమామ్‌లు ఖుద్బాను సజావుగా జరిపించారు. ప్రజాప్రతినిధులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్

ఏకాదశి సంబరం.. అంబరం



అనంతపురం ఆర్ఎఫ్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

తొలి ఏకాదశి వేడుకలు గురువారం జిల్లాలో ఘనంగా జరిగాయి. వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. పలు చోట్ల స్వామివారి కల్యాణోత్సవాలు కనులపండువగా జరిగాయి. పర్వదిన విశేషాలను అర్చకులు వివరించారు. - సాక్షి నెట్‌వర్క్

కొలువుల పంట!

- క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో జేఎన్‌టీయూ (ఏ) విద్యార్థుల సత్తా
- 360లో 285 మందికి ఉద్యోగాలు
- బీటెక్ చివరి సంవత్సరంలోనే బహుళ జాతి సంస్థలకు ఎంపిక
- ప్రత్యేక శిక్షణతో సత్ఫలితాలు



ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు

అనంతపురం: జేఎన్‌టీయూ (ఏ) ఇంజినీరింగ్ విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో కొలువులు దక్కించుకున్నారు. బీటెక్ చివరి సంవత్సరం పూర్తి అయ్యేలోపే సాఫ్ట్‌వేర్ కొలువుల్లో ఉద్యోగాలు సాధించి భళా అనిపించుకున్నారు. ఫైనలియర్ విద్యార్థులు 360 మందిలో.. 285 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చాలామందికి టీసీఎస్ కంపెనీలో ఉద్యోగాలు లభించాయి. ఒక విద్యార్థి ఫ్యాక్ట్‌సెట్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.10.08 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం దక్కించుకోవడం గమనార్హం.

అన్ని అంశాలపై అవగాహన..

సాఫ్ట్‌వేర్ దిగ్గజ కంపెనీ అయిన టీసీఎస్‌తో పాటు పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలతో 77 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల జేఎన్‌టీయూకు అవగాహన ఒప్పందాలు ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ కంపెనీలు అమలు చేస్తున్న అంశాలు, విధానాలపై క్యాంపస్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందిస్తున్నారు.ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై ప్రత్యేక సెమినార్లు నిర్వహిస్తున్నారు. దీంతోనే క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు సత్తా చాటారు.

కంపెనీ	ప్యాకేజీ (రూ. లక్షల్లో)	ఎంపికైన విద్యార్థులు
ఫ్యాక్ట్‌సెట్ సిస్టమ్స్	10.08	09
మెవుర్క్ టెక్నాలజీస్	8.5	08
మంత్ర సాఫ్ట్‌టెక్ ఇండియా	8.5	06
ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్	7.25	04
టీసీఎస్ (డిజిటల్)	7.02	18
ఆల్‌స్టామ్ గ్రూప్స్	6.8	06
హెల్త్‌కేర్ నౌ	6.0	05
మేధా సర్వో డ్రైవ్	4.49	07
సీటీఎస్	4.02	59
ఐబీఎం కార్పొరేషన్	3.5	06
ఇండో-ఎంఐఎం	3.5	10
ఆల్టైన్ ఇండియా	3.5	04
డెక్కన్ ఫైన్ కెమికల్స్	3.4	07
టీసీఎస్ (నిన్‌జా హైరింగ్)	3.36	100
ఇన్ఫోసిస్	3.36	21
హెటిరో ల్యాబ్స్	2.7	15

మంచి ప్యాకేజీతో కొలువు



జేఎన్‌టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్సెస్ కోర్సు పూర్తి చేశా. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో సత్తా చాటా. అంతకుముందు నిర్వహించిన రాత పరీక్షల్లోనూ ప్రతిభ కనబరిచా. బీటెక్ ఫైనలియర్ పూర్తి అయిన తక్షణమే మంచి ప్యాకేజీతో కొలువు దక్కింది.

– వేముల సాయి, విద్యార్థి

చాలా ఆనందంగా ఉంది



కంప్యూటర్ సైన్స్‌స్ బ్రాంచ్‌లో బీటెక్ పూర్తి చేశా. ఏకాగ్రతతో చదవాలి. ప్రతిభ ఉంటే కొలువులు దక్కుతాయి. ముఖ్యంగా కోడింగ్ అంశాలపై దృష్టి సారించా. కళాశాలలో నిర్వహించిన సెమినార్లు, శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యా. ఫ్యాక్ట్ సెట్ కంపెనీలో రూ.10 లక్షల పైచిలుకు ప్యాకేజీతో ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది.

– సీతా హరిత, కంప్యూటర్ సైన్సెస్ విద్యార్థిని

మారుతున్న అంశాలపై అవగాహన ఉండాలి



క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్సెస్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేశా. ఫ్యాక్ట్‌సెట్ కంపెనీలో రూ.10 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం దక్కింది. మంచి ఉద్యోగానికి ఎంపికవ్వాలంటే మారుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. కొత్తగా వస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్, మెషిన్ లెర్నింగ్ అంశాలపై దృష్టి కేంద్రీకరించా.

– ఓబిరెడ్డి కీర్తి, విద్యార్థిని

నిత్యం సాధన చేయాలి



ఉద్యోగ ఎంపిక విధానం పూర్తిగా మారింది. ఇప్పటికే టీసీఎస్ రాత పరీక్ష కొత్త విధానంలో చేపట్టింది. తుది ఇంటర్వ్యూలు జరగాల్సి ఉంది. మార్పు వల్ల మరింత పోటీ పెరిగింది. ఏదో ఒక సాఫ్ట్‌వేర్ కోడింగ్ ఉండాల్సిందే. ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు నిత్యం సాధన చేయాలి. క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం.

– డాక్టర్ జే. శ్రీనివాసులు, క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్

సాంకేతిక పురోగతితోనే దేశాభివృద్ధి

- ఏపీ సైన్స్ సిటీ సీఈఓ డాక్టర్ జయరామిరెడ్డి



మేథమేటిక్స్ విభాగం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ సువర్ణను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం: సాంకేతిక పురోగతితోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ సైన్స్ సిటీ సీఈఓ డాక్టర్ కే జయరామి రెడ్డి అన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని మేథమేటిక్స్ విభాగంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు రెండో రోజైన గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మేథమేటిక్స్ సబ్జెక్టులో నూతన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. వినూత్న ఆవిష్కరణలపై పరిశోధన విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలని కోరారు. టెక్సాస్-యూఎస్ఏ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎం. మల్లికార్జునయ్య 'నాన్ లీనియర్ డార్సీ బ్రింక్‌మన్-ఫోర్క్ హైమర్ ఫ్లూయిడ్ ఫ్లో మోడల్' అనే అంశంపై ప్రసంగించారు. ధార్వాడ వర్సిటీ ప్రొఫెసర్ కే బసవన్న గౌడ గ్రాఫ్ ఫంక్షన్లు, వాటి మధ్యనున్న విభిన్న సంబంధాలను వివరించారు. ఫిజీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వరరావు క్వాంటం మనీ స్కీములు, క్వాంటం క్రిప్టోగ్రఫిక్ ప్రొటోకాల్‌పై వివరించారు. జర్మనీలో ఉన్న మేథమేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ బూక్యా కిరణ్ నాయక్ ఫ్లూయిడ్ టు గ్యాస్‌హీట్, మాస్ ట్రాన్స్‌ఫర్ ప్రాసెసర్ గురించి వివరించారు. మేథమేటిక్స్ విభాగం పూర్వ ప్రొఫెసర్లు ప్రసాదరావు, ప్రొఫెసర్ సువర్ణ తదితరులను సన్మానించారు. ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ ఏ మల్లికార్జునరెడ్డి శనివారం పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించనున్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ జి. శోభాలత తదితరులు పాల్గొన్నారు.

బీమానందం

- వైఎస్సార్ పశునష్టపరిహార పథకం ద్వారా రూ.26.59 కోట్లు విడుదల
- పది రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ



బిల్లులు పరిశీలిస్తున్న పశుశాఖ జేడీ డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం, డాక్టర్ గోల్డ్‌ష్మన్

అనంతపురం అగ్రికల్చర్: వైఎస్సార్ పశునష్ట, జీవనష్ట పరిహారం పథకం కింద రావాల్సిన సొమ్మును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు విడుదల చేసింది. దీంతో లబ్ధిదారులైన పాడి రైతులు, జీవాల కాపర్లకు 'బీమా'నందం కలగనుంది. మూడేళ్లుగా పాడి రైతులు, జీవాల కాపర్లకు పైసా ఖర్చు లేకుండా 'వైఎస్సార్ పశునష్ట పరిహార పథకం' అమలు చేశారు. సంకరజాతి పశువు లేదా గేదెకు రూ.30 వేల చొప్పున, దేశీయ జాతికి రూ.15 వేల చొప్పున, గొర్రెలు, మేకలకు రూ.6 వేల చొప్పున పరిహారం వర్తింపజేశారు. వైఎస్సార్ పశునష్ట పథకం స్థానంలో 'వైఎస్సార్ పశు బీమా' పథకం అమలులోకి తెచ్చారు.

రూ.26.59 కోట్లు విడుదల..

పాత పథకం కింద పరిహారం మంజూరుపై అపోహలను తొలగిస్తూ... పాడి రైతులు, జీవాల కాపర్లకు లబ్ధి కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మూడేళ్లుగా వివిధ కారణాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7 వేల మంది పాడి రైతులకు చెందిన 8 వేల పాడి పశువులు, గేదెలు మరణించాయి. వేయి మంది కాపర్లకు చెందిన 4 వేల గొర్రెలు, మేకలు... మొత్తంగా 8 వేల మందికి చెందిన 12 వేల జీవాలు చనిపోయాయి. ఆయా కాపరుల ఖాతాల్లో రూ.26.59 కోట్లు జమ కానున్నాయి. డైరెక్టరేట్, కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజులుగా పశుశాఖ జేడీ డాక్టర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఆ శాఖ ఏడీలు, డాక్టర్లు, సిబ్బంది ట్రెజరీ, సీఎఫ్ఎంఎస్‌కు బిల్లులు పెట్టడంలో నిమగ్నమయ్యారు. పది రోజుల్లో పరిహారం జమయ్యేలా చర్యలు వేగవంతం చేశామని జేడీ తెలిపారు.

పోలీసుల పేరుతో వసూళ్లు

లేపాక్షి: మండలంలోని వడ్డిపల్లి, కొండూరు పరిసర ప్రాంతాల్లో పోలీసుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మునీర్ అహమ్మద్ వివరాల మేరకు... హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురానికి చెందిన చరణ్, జ్యోతిష్ గతంలో హిందూపురం సెబ్ సీఐ వద్ద డ్రైవర్‌గా, ఇతర పనులు చేసేవారు. సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో వారితో పాటు ఉండేవారు. అయితే ప్రస్తుతం వారిద్దరు ఎలాంటి పని చేయడం లేదు. సులభంగా డబ్బు సంపాదించాలన్న దురాలోచనతో ఈనెల 27న మండలంలోని వడ్డిపల్లికి వెళ్లి తాము స్పెషల్ ఎక్సైజ్ పోలీసులమని చెప్పి ఆ గ్రామానికి చెందిన వడ్డి జయకీర్తి అనే వ్యక్తి ఇంట్లో సోదాలు చేశారు. ఆయన ఇంట్లో నాలుగు మద్యం ప్యాకెట్లు దొరికాయి. అతని వద్ద డబ్బులు డిమాండ్ చేయగా లేవని చెప్పడంతో జయకీర్తి బంధువుల ద్వారా రూ.6 వేలు ఫోన్ పే ద్వారా దండుకున్నారు. వెళ్లిపోతూ వారింటిపక్కనే ఉన్న మరో మహిళ వద్ద నుంచి రూ. 3 వేలు లాక్కెళ్లారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందూపురం డీఎస్పీ పర్యవేక్షణలో కొన్ని గంటల్లోనే చరణ్, జ్యోతిష్‌లను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

టీడీపీ బస్సు యాత్ర అట్టర్‌ఫ్లాప్

- ప్రజల నుంచి స్పందన కరువై కంగు తిన్న 'కాలవ'
- ఆందోళనతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడే స్థితికి దిగజారాడు
- ఆయన కన్నా అవినీతిపరుడు మరొకరు ఉండరు
- విప్ కాపు రామచంద్రారెడ్డి ధ్వజం



రాయదుర్గం: 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో టీడీపీ తలపెట్టిన బస్సుయాత్ర రాయదుర్గంలో అట్టర్‌ఫ్లాపైందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. గురువారం రాత్రి స్థానిక స్వగృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బస్సు యాత్రకు రమ్మని ఊరూరా ప్రజలను బతిమాలినా స్పందన కరువైందని ఆరోపించారు. దీంతో కంగు తిన్న కాలవ శ్రీనివాసులు ఆందోళనకు లోనై ఇష్టమెచ్చినట్టు మాట్లాడే స్థితికి దిగజారిపోయాడన్నారు. యాత్ర ప్రారంభానికి ముందే రథం మొరాయించడం, ఆశించిన స్థాయిలో జనం లేకపోవడం, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించాల్సిన సమావేశం వాయిదా వేసుకుని వినాయక సర్కిల్‌కే పరిమితం చేయడం చూస్తే కాలవ పతనం అక్కడే ఖాయమైందని అర్థం చేసుకోవాలన్నారు. రెండు జిల్లాల నుంచి టీడీపీ ముఖ్య నాయకులను వెంట తీసుకొచ్చినా ప్రజలు ఆయనను నమ్మలేకపోయారన్నారు. టీడీపీ బస్సుయాత్ర శవయాత్రను తలపిస్తోందన్నారు. ఏ ముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. '2014లో అధికారం కోసం 610 దొంగ హామీలిచ్చాం. వాటిలో కనీసం ఆరు హామీలైనా సక్రమంగా నెరవేర్చామా..?' అన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. మళ్లీ అలాంటి హామీలతో కొత్త వేషాలు ధరించి వస్తే ప్రజలెలా విశ్వసిస్తారని నిలదీశారు. సీఎం జగన్‌ను తిట్టడం, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై ఇష్టారాజ్యంగా మాట్లాడడమే పనిగా పెట్టుకున్నారన్నారు. 2024 ఎన్నికల తర్వాత కాలవ రాజకీయ భవిష్యత్తు శూన్యం కాబోతుందన్నారు.

నీకన్నా అవినీతిపరుడు మరొకరు ఉండరు..

టీడీపీ హయాంలో అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని రాయదుర్గంలో ప్రకృతి సంపద కొల్లగొట్టిన నీచ బతుకు కాలవది కాదా..? అని విప్ కాపు ప్రశ్నించారు. మట్టి, ఇసుకనే ఆదాయ వనరుగా మార్చుకుని రూ.300 కోట్లు కూడగట్టింది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కాలవ అవినీతి బాగోతాన్ని ఆనాడే టీడీపీ మానస పుత్రికగా చెప్పుకునే ఈనాడులోనే 'మంత్రి ఇలాకాలో కంత్రీల కులాసా' అంటూ వచ్చిన కథం మరిచావా అంటూ నిలదీశారు. చేసింది తప్పుడు పనులు.. మాట్లాడేది శ్రీరంగా నీతుల్లా ఉన్నాయన్నారు. అసలైన దొంగ, దోపిడీదారు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇసుక పారదర్శకంగా టెండర్ల ద్వారా మాత్రమే అందిస్తున్నామన్నారు. వచ్చే ప్రతి పైసా ప్రభుత్వానికే చేరుతుందన్నారు. ఇసుకలో వచ్చే ఆదాయం ఆనాడు టీడీపీ నాయకులు పందికొక్కుల్లా మెక్కలేదా అని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబుకే గ్యారెంటీలేదని దుయ్యబట్టారు. ఓ విషయంలో ఆయన వెక్కివెక్కి ఏడ్చిన విషయం గుర్తుకు తెచ్చుకోవాలని, కాలవకూ అలాంటి పరిస్థితే వస్తుందనే విషయం మరచిపోవద్దని హెచ్చరించారు. ఇలాంటి తుస్సుయాత్రలు ఎన్నిచేసినా 2024 ఎన్నికల్లో టీడీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.







క్లుప్తంగా

కర్ణాటక మంత్రి నాగేంద్రతో ఎంపీ రంగయ్య భేటీ



మంత్రి నాగేంద్రతో మాట్లాడుతున్న ఎంపీ రంగయ్య

సాక్షి, బళ్లారి: అనంతపురం ఎంపీ తలారి రంగయ్య గురువారం కర్ణాటక రాష్ట్ర యువజన, క్రీడా, ఎస్టీ వర్గాల శాఖ మంత్రి బి.నాగేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. బళ్లారిలోని కౌల్‌బజార్‌లో బుడా మాజీ అధ్యక్షుడు హుమయూన్ ఖాన్ స్వగృహంలో మంత్రిని ఆయనతో పాటు కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ నాయకుడు తిప్పేస్వామి తదితరులు కలసి ముచ్చటించారు.

మహిళ ఆత్మహత్య

తాడిపత్రి: జీవితంపై విరక్తితో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... స్థానిక చుక్కలూరు పారిశ్రామిక వాడలో చిన్నపాటి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రమాదేవి (44) అక్కడే రాత్రి పూట ఓ గదిలో నిద్రిస్తుండేది. ఆమె భర్త ప్రసాద్ 20 ఏళ్ల క్రితం మృతిచెందాడు. మద్యానికి బానిసైన ఆమె కొన్నేళ్లుగా ఓ లారీ డ్రైవర్‌తో సహజీవనం సాగిస్తోంది. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి పెంచుకున్న ఆమె బుధవారం రాత్రి విషపూరిత ద్రావకం తాగి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రమాదేవి మృతదేహాన్ని పరిశీలించి, ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య తెలిపారు.

వివాహిత బలవన్మరణం

కళ్యాణదుర్గం: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామానికి చెందిన గొల్ల నాగేంద్ర, లక్ష్మీదేవి (40) దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కూలి పనులతో జీవనం సాగించేవారు. గురువారం ఉదయం కూలి పనులకు వెళ్లి వచ్చిన భర్త చిన్న పాటి విషయంగా లక్ష్మీదేవిని మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె వ్యవసాయ తోటలో చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి సమాచారం అందించడంతో కుటుంబసభ్యులు, పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తేజమూర్తి తెలిపారు.

ఉచితంగా 11 రకాల సేవలు

- అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి
- లేకపోతే సేవలు పొందలేరు

ప్రయోజనం

అనంతపురం అర్బన్: 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి జగన్ సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనుంది. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ అధికారులు సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను జారీ చేస్తారు. ఈ క్రమంలో ఈ నెల 30వ తేదీ వరకు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అసవరమైన సేవలకు సంబంధించిన అభ్యర్థనను రిజిస్టర్ చేస్తారు. క్యాంపు నిర్వహించే రోజున సరైన ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యేలా చైతన్య పరుస్తున్నారు. క్యాంపులోనూ సమస్యలపై అభ్యర్థనలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు.

సేవలకు అందజేయాల్సిన డాక్యుమెంట్లు...

- **కుల ధ్రువీకరణ పత్రం:** ఆధార్ కార్డు జిరాక్స్, బియ్యం కార్డు జిరాక్స్, 10వ తరగతి టీసీ, గతంలో జారీ చేసిన కులధ్రువీకరణ పత్రం, ఇంతకు ముందే ఇంటి పేరుతో జారీ చేసిన కుటుంబ సభ్యుల కుల ధ్రువీకరణ పత్రం.



వలంటీర్లు చేపట్టిన ఇంటింటికి సందర్శనను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి (ఫైల్)

- **ఆదాయ ధ్రువీకరణ పత్రం:** ఆధార్‌కార్డు జిరాక్స్, బియ్యం కార్డు జిరాక్స్
- **జనన ధ్రువీకరణ పత్రం:** జనన ధ్రువీకరణ ఆధారం, అఫిడవిటి, నాన్ అవైలబుల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్
- **మరణ ధ్రువీకరణ పత్రం:** దరఖాస్తు, మరణ ధ్రువీకరణ ఆధారం, అవిడవిటి, నాన్ అవైలబుల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బియ్యం కార్డు జిరాక్స్
- **మ్యుటేషన్, టైటిల్ డీడ్, పట్టాదారు పాసు పుస్తకం:** దరఖాస్తు, రిజిస్టర్ డాక్యుమెంట్లు, పాత పట్టాదారు పాసు పుస్తకం/ టైటిల్ డీడ్ (సెల్లర్ పీపీబి/టీడీ), పన్ను రసీదులు, కొత్తగా తీయించుకున్న పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సంతకం
- **వివాహ ధ్రువీకరణ పత్రం:** దరఖాస్తు, పెళ్లి ఫొటో, శుభలేఖ, పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారుడి ఆధార్ కార్డు జిరాక్స్, నివాస ధ్రువీకరణ పత్రం (రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్, ఓటరు గురింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, జాబ్‌కార్డు)
- **ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్:** దరఖాస్తు, మరణించిన వ్యక్తితో సంబంధం ఉన్న వారి పేరు, వయసుతో నోటరీ చేసిన అఫిడవిటి, ధ్రువీకరణకు బియ్యం కార్డు, నోటరీ ఐడీ, పాస్‌పోర్ట్, పాసుపుస్తకం, ఆధార్ కార్డు మణించిన వారితో దరఖాస్తుదారుకు ఉన్న సంబంధాన్ని సూచిస్తుంది.
- **ఆధార్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం:** మీ–సేవ దరఖాస్తు ఫారము, ఆధార్ కార్డు జిరాక్స్
- **కౌలు రైతుకు సీసీఆర్‌సీ కార్డు:** దరఖాస్తు, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం/ పాస్‌పోర్టు సైజు ఫొటో, భూ యజమాని అంగీకార పత్రం.
- **కొత్త బియ్యం కార్డు, విభజన కార్డు:** దరఖాస్తు ఫారము, ఆధార్ కార్డులు, పాత బియ్యం కార్డు, కొత్తకార్డు కోసం హౌస్ హోల్ మ్యాపింగ్
- **హౌస్ హోల్డ్ విభజన:** దరఖాస్తు, ఆధార్ కార్డులు, వివాహ ధ్రువపత్రం/ బియ్యం కార్డు/ ఆరోగ్య శ్రీకార్డు, తదితరమైనవి.

డాక్యుమెంట్లు తపనిసరి

జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా అందించే కార్యక్రమం జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు కొనసాగుతుంది. ప్రజల అభ్యర్థనకు సంబంధించి ధ్రువపత్రాలను సచివాలయ పరిధిలో నిర్వహించే క్యాంపులో జారీ చేస్తారు. సేవలు అందుకోవాలంటే నిర్దేశించిన డాక్యుమెంట్లను అర్జీదారు తప్పనిసరిగా సమర్పించాలి.

– ఎం.గౌతమి, కలెక్టర్

ప్రజాభిప్రాయం మేరకే పరిశ్రమ విస్తరణ

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

తాడిపత్రి: ప్రజాభిప్రాయం మేరకే సుగ్న స్పాంజ్ అండ్ పవర్ ప్లాంట్ ప్రతిపాదిత స్టీల్ ప్లాంట్ విస్తరణకు అనుమతులు మంజూరవుతాయని జేసీ కేతన్‌గార్గ్ తెలిపారు. మండలంలోని భోగసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న సుగ్న స్పాంజ్ అండ్ పవర్ ప్లాంట్‌ను విస్తరించేందుకు ఏపీ కాలుష్య నియంత్రణ మండలికి యాజమాన్యం దరఖాస్తు చేసుకుంది. దీంతో ప్లాంట్ విస్తరణ అంశంపై గురువారం ప్రజాభ్రిపాయ సేకరణ సభను జేసీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వారి అభిప్రాయాలు, సూచనలు చేశారు. మరి కొందరు వ్యక్తిగతంగా వారి అభిప్రాయాలతో కూడిన వినతులను అందజేశారు. ఇప్పటికే పరిశ్రమ నుంచి వెలువడుతున్న వ్యర్థాల వల్ల పంటల దిగుబడి తగ్గిందని, చర్మ, కంటి, తదితర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమ విస్తరిస్తే మరిన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. అయితే పరిశ్రమ విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, నిబంధనల మేరకు పరిశ్రమను నడుపుతూ, అదే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.



రెవెన్యూ అధికారులు, పరిశ్రమ సిబ్బందికి సూచనలిస్తున్న జేసీ కేతన్‌గార్గ్

అప్పటికీ కొందరు ప్రజాభిప్రాయ సేకరణను రసాభాసగా మార్చేందుకు ప్రయత్నిస్తుండడంతో కార్యక్రమాన్ని అర్థాంతరంగా ముగించి, సమీప గ్రామాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని తహసీల్దార్ మునివేలు, ఈఓఆర్డీ జిలాన్ బాషాతో పాటు పరిశ్రమ యాజమాన్యానికి సూచించి జేసీ వెళ్లిపోయారు. డీఎస్పీ గంగయ్య ఆధ్వర్యంలో సీఐలు లక్ష్మీకాంతరెడ్డి , ఆనందరావు, శంకర్‌రెడ్డి బందోబస్తును పర్యవేక్షించారు. అనంతపురం ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ కృష్ణారెడ్డి, పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలు, రెవెన్యూ, ఎంపీడీఓ, సచివాలయ కార్యాలయ అధికారులు, ఎన్‌జీఓలు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

విపక్షాలకు జనంలో ఆదరణ కరువు

- టీడీపీ బస్సు యాత్రకు స్పందన లేమి
- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనతో జనంలో ప్రతిపక్షాలు ఉనికి కోల్పోయాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బెళుగుప్ప మండలం తగ్గపర్తిలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీకి పట్టు ఉన్న గ్రామాల్లో సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. దీంతో విపక్షాలకు చెందిన పలువురు సైతం వైఎస్సార్‌సీపీ పాలన వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. టీడీపీ బస్సు యాత్ర, యువగళం యాత్ర, జనసేన వారాహి యాత్రలు చేపట్టినా ప్రజల్లో స్పందన లేదన్నారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు తమకు అనుకూల పచ్చమీడియాతో దుష్ప్రచారం సాగిస్తున్నారని, ఈ అంశాన్ని కూడా ప్రజలు పట్టించుకోకపోవడంతో టీడీపీ నేతలకు పిచ్చెక్కిపోయిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాసమస్యలను గుర్తించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా ప్రజల ముంగిటకే వెళుతున్నారన్నారు. దీంతో బస్సు యాత్ర వాయిదా పద్ధతిలో కొనసాగుతోందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. రాబోవు మరో 30 ఏళ్ల పాటు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కొనసాగడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీపీ పెద్దన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, వైస్ ఎంపీపీ పుష్పావతి, సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, వాల్మీకి, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు రామాంజినేయులు, గోవిందు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు త్రిలోక్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, రాజగోపాల్, ఎస్‌కే ఎర్రిస్వామి, నారా శ్రీరాములు, హరి, రామాంజినేయులు, అనిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై. విశ్వేశ్వరరెడ్డి

టీడీపీ ప్రచారంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు



కొట్టాలపల్లిలో టీడీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుడు శ్రీనివాసయాదవ్

యాడికి: నిబంధనలకు విరుద్ధంగా పార్టీ కార్యక్రమాల్లో ఓ ఉపాధ్యాయుడు పాల్గొనడం వివాదాలకు తావిచ్చింది. వివరాలు.. యాడికి మండలం వి.కొట్టాలపల్లిలో బుధవారం సాయంత్రం తాడిపత్రి టీడీపీ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరూరు ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాసయాదవ్ (ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు) ముందుండి నడిపించడం గమనార్హం. అస్మిత్‌రెడ్డితో కలసి ఇంటింటికీ తిరిగి రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతునివ్వాలంటూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ప్రచారం సాగించడం వివాదాస్పద చర్చకు తెరలేపింది.

నీటి సంపులో పడి చిన్నారి మృతి



జస్వంత్ (ఫైల్)

రాయదుర్గం: ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ చిన్నారి మృతి చెందాడు. కాగా, మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఆ దిశగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. వివరాలు.. రాయదుర్గంలోని చంద్రబాబు కాలనీకి చెందిన సరిత అలియాస్ సిరాజ్, మంజునాథ దంపతులకు జస్వంత్ అనే మూడేళ్ల చిన్నారి ఉన్నాడు. బుధవారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కాసేపటికి కనిపించకుండా పోయాడు. చుట్టుపక్కల ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సైతం రంగంలో దిగి గాలింపు చేపట్టారు. ఆచూకీ చిక్కలేదు. గురువారం ఉదయం వీరు నివాసముంటున్న ఇంటి సమీపంలో నిర్మాణం చేపట్టిన ఇంటిలోపల నీటి సంప్‌లో చిన్నారి మృతదేహం బయటపడింది. ఒక్కగానొక్క కొడుకు మృతిచెందాడనే వార్త తెలియగానే తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, చిన్నారి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. నిర్మాణం చేపట్టిన ఇంటి లోపలి భాగాన సంప్ తవ్వారని, అక్కడికి చిన్నారి ఎలా వెళ్లాడో అర్థం కావడం లేదంటున్నారు.ఆడుకుంటూ వెళ్లి అందులో పడినా చిన్నపాటి గాయం కూడా లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ లక్ష్మన్న తెలిపారు.

విషపు నీరు తాగి జీవాలు మృతి




మృతి చెందిన జీవాలను చూపుతున్న గ్రామస్తులు


కళ్యాణదుర్గం రూరల్: విషపు నీరు తాగి 20 జీవాలు మృత్యువాత పడ్డాయి. బాధిత కాపరులు తెలిపిన మేరకు... కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన ఆనంద్, విజయ్, ఎర్రిస్వామి గొర్రెలు, మేకల పోషణతో జీవనం సాగిస్తున్నారు. గురువారం ఉదయం జీవాలను మేపునకు గ్రామ శివారులోకి తోలుకెళ్లారు. మధ్యాహ్నం నీటి కోసం జీవాలను ఓ రైతు తోటలోకి తీసుకెళ్లారు. అప్పటికే రైతు తొట్టిలో నీటికి క్రిమి సంహారక మందులు కలిపి డ్రిప్ ద్వారా పంటకు అందించేందుకు సిద్ధం చేసి, పనిపై పక్కకు వెళ్లాడు. అదే సమయంలో అక్కడకు జీవాలను వదలడంతో తొట్టిలోని నీటిని తాగిన 20 మేకలు, గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇందులో ఆనంద్‌కు చెందిన 9 మేకలు, విజయ్‌కు చెందిన ఏడు గొర్రెలు, ఒక మేక, ఎర్రిస్వామికి చెందిన మూడు మేకలు ఉన్నాయి. దాదాపు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు కాపరులు వాపోయారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

తాడిమర్రి: వీధి కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన తాడిమర్రిలోని బీసీ కాలనీ చోటు చేసుకుంది. గురువారం ఉదయం గొర్రె పిల్లలను పాదిలిలో ఉంచి మందను మేపునకు కాపరి గంగాధర్ తోలుకెళ్లినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది.

అండర్-19 క్రికెట్ టోర్నీలో 'అనంత' శుభారంభం





చెరో 68 పరుగులు చేసిన వెంకట లోకేష్, వీరారెడ్డి

కడప స్పోర్ట్స్: వైఎస్సార్ జిల్లా కడపలోని వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానం వేదికగా గురువారం ఏసీఏ అండర్–19 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. తొలిమ్యాచ్‌లో కడప, కర్నూలు జట్లు తలపడగా 4 వికెట్ల తేడాతో కడప జట్టు విజయం సాధించింది. అలాగే కేఓఆర్ఎం మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో అనంతపురం, నెల్లూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన అనంతపురం జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 308 పరుగులు చేసింది. జట్టులోని వీరారెడ్డి, వెంకటలోకేష్ చెరో 68 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్ వెంకయ్య 4 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు బ్యాట్స్‌మన్ 38.5 ఓవర్లలో 192 పరుగులకే ఆలౌట్ అయ్యారు. జట్టులోని మన్విత్ 95 బంతుల్లో 8ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేశారు. అనంత బౌలర్లు ప్రదీప్ 4, తన్వీర్ 3 వికెట్లు తీశారు. దీంతో అనంతపురం జట్టు 116 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది.

దీర్ఘకాలిక నొప్పి మాయం

'ఇట్స్‌గాన్.. పోయ్‌పాచే.. పోయిందే'.. అమృతాంజన్‌కు సంబంధించిన పాత యాడ్ గుర్తుందా? ఇలా రాయగానే.. అలా నొప్పి మాయమవుతుందనే రీతిలో రూపొందించిన యాడ్ అప్పట్లో అందరినీ ఆకట్టుకుంది. యాడ్ విషయం ఏమో గానీ ఇలా చికిత్స చేయగానే దీర్ఘకాలిక నొప్పులన్నీ అలా మటుమాయమైతే ఎలా ఉంటుంది? అద్భుతంగా ఉంటుంది కదూ. అయితే ఇది సాధ్యమేనని నిరూపించారు అనంతపురం సర్వజనాస్పత్రిలోని అనస్తీషియా వైద్యులు. ఎలాంటి శస్త్రచికిత్స.. కుట్లు లేకుండా అందజేస్తోన్న అరుదైన చికిత్సకు అనతి కాలంలోనే అనూహ్య స్పందన లభించింది.

- కోత లేదు... కుట్లూ లేదు
- దీర్ఘకాలిక నొప్పులతో బాధపడేవారికి ఉత్తమ సేవలు
- సర్వజనాస్పత్రిలోని పాలియేటివ్ కేర్‌కు అనూహ్య స్పందన

అనంతపురం క్రైం: దీర్ఘకాలిక నొప్పులతో బాధపడే వారికి ప్రభుత్వ సర్వజనాస్పతిలోని అనస్తీషియా వైద్యుల ఆధ్వర్యంలో పాలియేటివ్ కేర్ (ఓపీ నెం. 39) యూనిట్ ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌ను ఈ ఏడాది మే 5న ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని లాంఛనంగా ప్రారంభించినప్పటి నుంచి రోజూ ఓపీ సేవలు అందజేస్తున్నారు. కేసు తీవ్రతను బట్టి చికిత్సను అందిస్తున్నారు. ఇప్పటి వరకూ దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న 581 మంది చికిత్స అందుకోగా, వీరిలో 533 మంది మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు, 36 మంది వెన్నుపూస నొప్పితో బాధపడేవారు, 12 మంది మెడ వద్ద నొప్పితో బాధపడే వారు ఉన్నారు.


ఇతర జిల్లాల నుంచి తరలి వస్తున్న రోగులు

పాలియేటివ్ కేర్ యూనిట్‌లో సేవలు అందుకుని కోలుకున్న రోగులు తమ అనుభవాలను స్నేహితులు, బంధువులకు పంచడంతో సర్వజనాస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య క్రమేణ పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం చికిత్స కోసం 818 మంది వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరిలో ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు నెల్లూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు చెందిన వారుండడం గమనార్హం. దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతూ చికిత్సకు వచ్చే వారి సంఖ్య వందల్లో పెరగడంతో చికిత్స కోసం రోగులు నెలలు తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంది. అయితే అత్యవసర సేవల కింద నడవలేని స్థితిలో ఉన్న వారికి సత్వరమే చికిత్స అందజేస్తున్నారు.



దీర్ఘకాలిక మోకాలి నొప్పితో బాధపడుతున్న రోగికి చికిత్స చేస్తున్న డాక్టర్ నవీన్, బృందం

సమష్టి కృషితోనే సేవలు



ఆపరేషన్ థియేటర్‌లోని స్వీపర్ మొదలు అనస్తీషియా టెక్నీషియన్, స్టాఫ్‌నర్సులు, వైద్యుల వరకూ అందరి సమష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైంది. ఇతర జిల్లాల నుంచి కూడా దీర్ఘకాలిక నొప్పులతో బాధపడే వారు చికిత్స కోసం వస్తున్నారు. అత్యవసర కేసులకు వచ్చిన రోజే వైద్య పరీక్షలు చేయించి సేవలందిస్తున్నాం. సాధారణ కేసులను తేదీల ప్రకారం సేవలందించేలా చర్యలు తీసుకున్నాం. పైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందిస్తున్న సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. – డాక్టర్ నవీన్, హెచ్‌ఓడీ, అనస్తీషియా విభాగం

కనుల పండువగా 'తొలి ఏకాదశి'

ప్రశాంతి నిలయం: ప్రశాంతి నిలయంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) పర్వదిన వేడుకలు గురువారం కనుల పండువగా సాగాయి. గోవా, మహారాష్ట్ర నుంచి తరలివచ్చిన భక్తుల వేదపఠనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాండురంగడు, రుక్మిణి మాత విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఊరేగింపుగా సత్యసాయి మహాసమాధి చెంతకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యసాయిని విఠలేశ్వరుడిగా కొనియాడుతూ సాగిన నృత్య రూపకం ఆకట్టుకుంది. పడమటి మహారాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ధర్మేష్ వైద్య మాట్లాడుతూ.. సాయి, పాండురంగ విఠలుడి మధ్య సారూపత్యను, దిండి (యాత్ర) ప్రాముఖ్యతను వివరించారు. సాయంత్రం జరిగిన వేడుకల్లో పడమటి మహారాష్ట్ర -1 సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు శ్రీనివాస్ రాఘవన్ మాట్లాడతూ ఆషాఢ ఏకాదశి వేడుక విశిష్టతను తెలిపారు. అనంతరం లఘు నాటికతో బాలవికాస్ విద్యార్థులు ఆకట్టుకున్నారు.



విఠల్ బార్వా పేరుతో మహారాష్ట్ర భక్తులు ఇస్తున్న నృత్య ప్రదర్శన

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

నవోదయ కోచింగ్

1st జూలై నుండి కొత్త బ్యాచ్ ప్రారంభం. బాల బాలికలకు హాస్టల్ వసతి కలదు. రూరల్ SC,ST విద్యార్థులకు ప్రత్యేక రాయితీ కలదు. అనంతపురం. సెల్ : 9182837914. [A-776754]

B.Tech / B.Pharm

AP EAPCET లో క్వాలిఫై అయితే ఫ్రీ ఎడ్యుకేషన్, క్వాలిఫై కాకపోతే ఓన్లీ హాస్టల్ ఫీజుతో B.Tech, B-ఫార్మసీ చదివే అవకాశం. సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-917]

PARAMEDICAL

B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1450]

ఉచిత శిక్షణ ఉపాధి

గ్రామీణ నిరుద్యోగ యువతకు 4 నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar skill Education,కడప. సంప్ర: 9063082227. [C-785822]

REAL ESTATE

TOLET

అనంతపురం, రుద్రంపేటలో బెస్ట్‌కేర్ హాస్పిటల్ ఎదురుగా 1 BHK ఇల్లు, నీటి వసతితో అద్దెకు కలదు. సంప్ర. సెల్ : 9900498485. [A-776761]

విల్లాస్ - బాడుగకు

TOLET : ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించబడిన ప్రముఖ రేణుక గేటెడ్ కమ్యూనిటీ నందు అన్ని వసతులతో, కొన్ని విల్లాస్‌లు ఖాళీగా ఉన్నవి. సంప్ర : 9000856501, ATP. [A-927]

SERVICES

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2404]

WATER PROOFING

SSB వాటర్ ప్రూఫింగ్: స్లాబ్, బాత్రూమ్స్, సైడ్ వాల్స్, బాల్కనీ, ట్యాంక్, టెర్రస్ లీకేజీలు 20 సం॥ల అనుభవంతో కెమికల్స్ ద్వారా 10 సం॥ గ్యారెంటీతో చేయబడును. ఫోన్: 7337067834 [H-788911]

వధువు కావలెను

రెడ్డి / 28 సం॥ / B.Tech./ పొలం + లారీ ట్రాన్స్ పోర్ట్ గల కడప అబ్బాయికి తగిన, అందమైన, మంచి కుటుంబానికి చెందిన రెడ్డి వధువు కావలెను. డైరెక్ట్ : 9676719135. [A-776759]

శ్రీ గాయత్రీదేవి జ్యోతిష్యాలయం

ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. పండింట్ S.V. శాస్త్రి గారు గత 70 సం॥లుగా అనంతపురంలో స్థిరపడి ఉంటున్నారు. స్త్రీ, పురుషులకు ఎటువంటి సమస్యకైనా గాయత్రి దేవి పూజ చేసి 7 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబడును. సెల్: 7676703640. [A-7569]

WANTED

కనగానపల్లి మండలం, ముక్తాపురం గ్రామం దగ్గర వ్యవసాయం పనులు చేయుటకు తోటమాలి కావలెను. సంప్ర॥ సెల్ : 9701637389, 8328521391. [A-923]

హాస్టల్ వార్డెన్లు వంట మనుషులు, హాస్టల్ ట్యూటర్స్, వాచ్‌మెన్, Maths టీచర్లు అర్జెంటుగా కావలెను. సెల్ : 9491986783, అనంతపురం. [A-776753]

అనంతపురం నగరంలోని, ప్రముఖ పాలిటెక్నిక్ కాలేజ్‌లో పనిచేయుటకు B.Tech / M.Tech / M.Sc. మ్యాథ్స్ చదివిన, మంచి అనుభవం కల్గిన అధ్యాపకులు కావలెను. సంప్ర : 8886621124, 8886621125, 8886621128. [A-776755]

టీచర్స్ కావలెను : 1 నుండి 5వ తరగతి వరకు బోధించుటకు అన్ని సబ్జెక్టులకు టీచర్స్ కావలెను. # రూట్స్ పబ్లిక్ స్కూల్, రాచానపల్లి, GNR వనం, బళ్లారి రోడ్డు, ATP. సెల్ : 9908433610, 9000575759. [A-776756]

ఉద్యోగాలు: YMC నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో Job చేయుటకు యువతీ యువకులకు అవకాశం కలదు. అ: 10th, ఇంటర్, డిగ్రీ (P/F) Age: 18 to 30. నో ఫీజు. సెల్: 9177342337. [WA-6994]

హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899 [HA-337]

ప్రముఖ బ్యాంకుల యందు కాంట్రాక్టు/ ఔట్ సోర్స్‌లో వర్క్ చేయడానికి ఫీమేల్ స్టాఫ్ అ॥కా॥ను. జీ: 15k-34k. ఇంట్రెస్ట్ ఉన్నవారు డిటేల్స్ వాట్సాప్ చేయండి. ఫోన్ : 6281159171 [HA-29751]

మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221323]

పామిడి పట్టణంలో ఉన్న యస్.ఆర్. డిగ్రీ కళాశాలలో పనిచేయుటకు అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించిన అధ్యాపకులు వెంటనే కావలెను. సంప్రదించండి సెల్ : 9959803279, 9676292629 [A-776757]

విజయవాడ, గాయత్రినగర్‌లోని SVVC మా సంస్థ కొరకు అనంతపురం జిల్లాలో పని చేయుటకు మండలాల వారీగా 50 సం॥ లోపు వయస్సు గల లేడీస్ & జెంట్స్ కావలెను. 93477 79584. [NA-10343]

WANTED ENGLISH TEACHER for 6 to 10th English Medium Classes. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, Near PENUKONDA, Sri Sathya Sai (Dist). 8309913221, 9347986668. [A-932]

Paparao High School, K.Uppalapadu, Prakasam Dist. Wanted Experienced Teachers for High school English, Primary School, Data Entry Op., Office Staff & Clerks. Salary negotiable. Free Food & Accommodation. Call: 7019326579/ 8008622210 - Principal. [HA-03171]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

ఫర్నిచర్స్, ఆటోమొబైల్, కంప్యూటర్స్, సర్వీసెస్

4 లైన్లు రూ. 270/-
అదనపు లైను రూ. 60/-
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం

ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADEPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

క్లుప్తంగా

నేడు డీఎంహెచ్ఓ పదవీ విరమణ

అనంతపురం క్రైం: డీఎంహెచ్ఓ డాక్టర్ కోసి వీర బ్బాయి శుక్రవారం పదవీ విరమణ చేయను న్నారు. డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరగనుంది. జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్లు, పీహెచ్‌సీ వైద్యా ధికారులు కార్యక్రమానికి హాజరుకానున్నారు.

అనంతలో పలు ప్రాంతాల్లో డీజీపీ పర్యటన



డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డితో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీనేత అంబటి ఆదినారాయణరెడ్డి

అనంతపురం: అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. వైఎ స్సార్‌సీపీ నాయకుడు అంబటి ఆదినారాయణ రెడ్డి ఇంట్లో డీజీపీ మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి బెంగళూర్‌కు తిరుగు పయనం అయ్యారు.

రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



ఏకలవ్యుడి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఏపీవైఎస్ఎస్ నాయకులు

రాప్తాడు: ఎరుకల కులస్తులకు రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఏపీ వైఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు సాకే రాజశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని చిన్మయన గర్‌లో ఏపీవైఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏకలవ్యుడి జయంతి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు ఎరుకల కులస్తులకు రాజకీయ అవ కాశం కల్పిస్తామని చెప్పి, విస్మరించారన్నారు. కార్యక్రమంలో ఏపీవైఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రకాష్, ఉపాధ్యక్షులు వెంకట రమణ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో అధిక దిగుబడి



రైతులకు పంటలసాగుపై అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రవికుమార్

రాప్తాడు: పంటల సాగులో విత్తనశుద్ధి పాటిస్తే అధిక దిగుబడి సాధించొచ్చని అనంతపురం ఏడీఏ రవికుమార్ అన్నారు. ఆయన గురు వారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని రాప్తాడులో ఆముదం పంట సాగు చేశారు. రాప్తాడులో రైతులు పామల్ల ఎర్రి స్వామి, పామల్ల గోపాల్ తమ పొలంలో ఆముదం పంట సాగు చేశారు. స్థానిక ఏఓ వెం కటేశ్వర ప్రసాద్‌తో కలిసి ఏడీఏ పొలంలోకి వెళ్లి ఆముదం పంటను విత్తి, విత్తన శుద్ధి, భూసార పరీక్షలు, పంటల నమోదుపై అవ గాహన కల్పించారు. ఏడీఏ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్‌లో ఎక్కువగా రైతులు వేరుశనగ పంట సాగు చేస్తున్నారన్నారు. విత్తన శుద్ధి చేసే టప్పుడు రైతులు మాస్కులు, చేతులకు గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలన్నారు. రైతులు భూసార పరీక్షలు చేసుకుని వ్యవసా యాధికారుల సూచనల మేరకు ఎరువులు పం టలకు వినియోగించుకోవాలన్నారు.

'గణిత డైరీ' ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న డీఈఓ సాయిరామ్

రాప్తాడురూరల్: ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన 'గణిత డైరీ'ని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరామ్ గురు వారం ఆవిష్కరించారు. డైరీని పరిశీలించిన డీఈఓ చాలా బాగుందని ప్రశంసించారు. ప్రతి గణిత ఉపాధ్యాయుడూ ఉపయోగించాలని, త్వరగా అందరికీ అందించేలా ఫోరం చూడాలని తెలిపారు. కార్యక్రమంలో గణిత ఫోరం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నారాయణస్వామి, జిల్లా గౌరవాధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్య దర్శి శివప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చం ద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గోపాల్ నాయుడు, జయరామ్‌నాయక్, రవీంద్రనాథ్, రేనాటి సత్య నారాయణరెడ్డి , మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఏఎంసీ తనిఖీ

అనంతపురం క్రైం: ప్రభుత్వ సర్వజనాస్ప త్రిలోని అక్యూట్ మెడికల్ కేర్ యూనిట్ (ఏఎంసీ)తో పాటు పలు వార్డులను సూపరిం టెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఏఎంసీలో రోగులకు అందుతున్న సేవలు, పారిశుధ్యం, తదితర వాటిపై ఆయన ఆరా తీశారు. ఈ సం దర్భంగా అక్కడి సిబ్బంది పలు సమస్యలను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు.



ప్రార్థనలకు సిద్ధమవుతున్న ముస్లింలు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డి



ప్రార్థనలు చేస్తున్న ముస్లింపెద్దలు, చిన్నారులు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



అనంతపురంలో ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



బక్రీద్ సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

అనంతపురం కల్చరల్: జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. సామూహిక ప్రార్థన లకు తరలి వచ్చిన ముస్లింలతో ఈద్గా మైదానాలు కిటకి టలాడాయి. ఉదయం నుంచే డ్రైవర్స్‌కాలనీ, హెచ్చెల్సీ కాలనీ, పిల్లిగుండ్ల కాలనీల్లోని ఈద్గా మైదానాల్లో పేష్ ఇమామ్‌లు పవిత్ర ఖురాన్ ప్రబోధాలను వినిపించారు. ఖుద్బాలో ఇబ్రహీం, ఇస్మాయిల్ త్యాగనిరతిని, మహ్మద్ ప్రవక్త (స) వినిపించిన సురాల ప్రాముఖ్యతను, బక్రీద్ పర్వదిన విశిష్టత, త్యాగనిరతిని వివరించారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి, మేయర్ వసీం, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం: ఈద్గా మైదానం సమీపంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకేస్ ఫయాజ్ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఆత్మీయ అతిథులు మేయర్ వసీం, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైపుల్లా బేగ్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ రిజ్వాన్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గౌసుబేగ్, కోఆప్షన్ మెంబర్ షంషుద్దీన్, కార్పొరేటర్ మహబూబ్ బాషా తదితరులు రక్తదానం చేసిన 151 మంది యువ కులను అభినందించారు.

ఆత్మకూరు: మండల వ్యాప్తంగా గురువారం భక్తిశ్రద్ధ లతో బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. మండల కేం ద్రంలోని నూరియా జామియా మసీద్ దగ్గర నుంచి ఈద్‌గా వరకు ముస్లింలు అందరూ కలసి వెళ్లారు. అనంతరం అక్కడ దువా చదివి, నమాజ్ చేశారు. అల్లాహ్ గొప్పతనం గురించి హజరత్ సయ్యద్ షబ్బీర్ వివరించారు. అనంతరం స్థానిక సర్దార్‌వలి దర్గాలో చక్కెర చదివింపులు చేసి ప్రార్థనలు చేశారు. మండల వ్యాప్తంగా ముస్లింలు ఈద్‌గా దగ్గరకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

రాప్తాడు: మండలంలోని ముస్లింలు గురువారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం 7.30 గంటలకు స్థానిక మసీదుకు చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా ఈద్గా మైదానానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. ముస్లిం మత పెద్ద మౌలానా నౌమాన్ ఈద్గా మైదానంలో బక్రీద్ పండుగ గురించి వివరిం చారు.

కనగానపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు గురువారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. మామిళ్లపల్లి గ్రామంలోని మసీద్ దగ్గర జరిగిన సామూహిక ప్రార్థనల్లో చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చి వందలాదిగా పాల్గొన్నారు.

రామగిరి: మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను ముస్లింలు గురువారం జరుపుకున్నారు. పేరూరు, పెద్దకొండాపురం, గంగంపల్లి, కుంటిమద్ది, మాదాపురం, రామగిరి గ్రామాల్లో ఉదయాన్నే ముస్లిం లు ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు.



ఆత్మకూరులో ఈద్‌గా వద్ద దువా చదువుతున్న ముస్లింలు



మామిళ్లపల్లి మసీద్ వద్ద సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



పండుగ సందర్భంగా పాటలు పాడుతున్న దృశ్యం



నగరంలో ప్రార్థనల్లో పాల్గొన్న చిన్నారులు

'జగనన్న సురక్ష'కు సర్వం సిద్ధం

అనంతపురం క్రైం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ఏర్పా ట్లను నగరపాలక సంస్థ అధికారులు పూర్తి చేశారు. జూలై 1న నగరంలో మూడు సెంటర్లలో కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు అధికారులు నిర్ణయిం చారు. మొత్తం 12 క్యాంపులను అధికారులు ఏర్పాటు చేసి, అన్ని సచివాలయాల పరిధిలోని గుర్తించిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే, మేయర్, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, తదితర సిబ్బంది కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు. వారం రోజులుగా నగరంలోని 50 డివిజన్లలోని 74 సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది వలంటీర్లు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు, తదితరులు ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చే నెల 1న నగరంలోని మూడు సెంటర్లలో జగనన్న సురక్ష కార్యక్రమం జరగనుంది. 25, 26, 27,28 సచివాలయాలకు సంబంధించి కోర్టు రోడ్డు ఐటీ మిట్ట వద్ద ఉన్న 26వ సచివాలయంలో, 22,23,24 సచివాలయాలకు సంబంధించి క్లాక్‌ట వర్ వద్ద ఉన్న ఆ సచివాలయాల్లో, 1,2 సచి వాలయకు సంబంధించి ఎంజీ కాలనీలోని 2వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, కార్యదర్శి సంగం శ్రీనివాసుల ఆధ్వర్యంలో మూడు బృందాలు కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసు కున్నారు. మూడు బృందాల్లో 5 నుంచి ఆరుగురు అధికారులు పర్యవేక్షించనున్నారు.

2,381 ఫిర్యాదులు: జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం కుల, ఆదాయ, జనన, మరణ, మ్యుటే షన్, టైటిల్ డీడ్, వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీ కరణ పత్రాలు, ఆధార్‌కార్డుకు మొబైల్ నంబర్ లిం క్, కౌలు రైతులు కార్డు, కొత్త, స్ప్లిట్ రేషన్‌కార్డులు, హౌస్‌హోల్డ్ స్ప్లిట్ ఇలా 11 రకాల సేవలు అందించ నుంది. తొలి క్యాంపు జరిగే 9 సచివాలయాలకు సంబంధించి మొత్తం 2381 ఫిర్యాదులు వచ్చాయి. అందులో ఇన్‌కం, 1102, కులధ్రువీకరణ 1122, ఫ్యామిలీ సభ్యులు 3, మొబైల్ ఆధార్ లింకేజ్ 76, హౌస్‌హోల్డ్ స్ప్లిట్ 13, రేషన్ కార్డు 99, మరణ ధ్రువీకరణ పత్రం 2, పుట్టిన 18, మ్యారేజ్ ధ్రువీక రణ పత్రం 2 కావాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్యాంపు రోజున ఫిర్యాదు చేయొచ్చు

నగరంలోని వివిధ డివిజన్లలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వచ్చే నెల 1 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నాం. దాదాపుగా 12 క్యాంపు లను నిర్వహించి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుం టాం. ఫిర్యాదుదారులు క్యాంపు జరిగే రోజున వారి సమస్యను తెలియజేయొచ్చు. అర్హులంద రికీ సంక్షేమం అందించడమే ప్రభుత్వం లక్ష్యం.

– రమణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్

సంబరంగా 'గోరింట' సంప్రదాయం



తొలిఏకాదశి సందర్భంగా చేతికి గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు

అనంతపురం కల్చరల్: నగరంలోని మారుతీనగ ర్‌లో ఆషాఢమాసం తెచ్చే గోరింట సంప్రదాయాన్ని సందడి ఆనందోత్సాహాల మధ్య జరిగింది. వైఎస్సా ర్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గోరింట సం ప్రదాయాన్ని వేడుకగా జరుపుకున్నారు. ఆటపాట లతో ఉల్లాసంగా గడిపారు. ఆషాఢమాసం ప్రాముఖ్యతను అనంత మాలతి వివరించారు. ఆషాఢమాసం అతివలు మెచ్చే సంప్రదాయాలు అందిస్తుందని, చర్మవ్యాధులను తగ్గించే గోరింట సంప్రదాయాన్ని పెద్దలు ఏర్పాటు చేశారన్నారు. ఏటా తొలి ఏకాదశినాడు గోరింటాకును అతివలం దరికీ అందించే సంప్రదాయాన్ని పాటిస్తున్న తీరును పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ నాయకురాళ్లు శోభ, భారతి, సుజాత, రాధాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు







పూజలందుకున్న చెన్నకేశవస్వామి, పాలచెర్లప్పస్వామి, అనంతపురంలోని ఆర్ఎఫ్‌రోడ్డులో వెంకటేశ్వరస్వామి

రాప్తాడు: మండలంలోని 16 గ్రామాల్లో ప్రజలు తొలి ఏకాదశి వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఉద యమే గ్రామాల్లో ప్రజలు ఆలయాలకు వెళ్లి భక్తి శ్రద్ధ లతో ప్రత్యేక పూజలు చేశారు. మరూరు గ్రామం లో చిన్న కదిరయ్య స్వామి, హంపాపురంలోని 39 అడుగుల అభయాం జనేయ స్వామి, రాప్తా డులో పండమేటి వెంకట రమణస్వామి ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. పాలచెర్లలో బుక్కచె ర్లకు చెందిన కురుబలు (కాపాడం వాసులు) పాలచె ర్లప్ప స్వామికి పూజలు చేసి, అన్నదానం చేశారు. ఎస్ఐ ఆంజనేయులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అనంతపురం కల్చరల్: ఆషాఢమాసంలో వచ్చిన తొలి ఏకాదశి వేడుకలు గురువారం పలు చోట్ల నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాతూరులోని ప్రాచీన చెన్నకేశవాల యంలో ఉదయం స్వామివారి మూలమూర్తికి విశేష అలంకార సేవలు నిర్వహించారు. స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం, బాలాజీ మందిరం తదితర చోట్ల శ్రీలక్ష్మీ సమేత వేంకటేశ్వ రుడికి అభిషేక, అలంకార సేవలు జరిగాయి. ఆదిమూర్తినగర్‌లోని షిర్డీసాయి మందిరంలో సామూ హిక విష్ణు సహస్రనామ పారాయణం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

కనగానపల్లి: మండలంలోని పలు ఆలయాల్లో గురు వారం భక్తులు తొలి ఏకాదశి పూజలు నిర్వహించారు. తిరుమలదేవర కొండ, తగరకుంట సమీపంలోని గుల గానయ్య కొండపై వెలసిన వేంకటరమణ స్వామి ఆల యాలకు స్థానిక ప్రజలు పూజలు చేశారు. కుర్లపల్లిఎ వారాదయ్య స్వామిని దర్శించుకునేందుకు భక్తులు కాలినడకన వెళ్లారు.



ఆర్ఎఫ్‌రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

విశ్వాసంతోనే మనిషికి ఉత్తమ జీవితం



వాక్యోపదేశం చేస్తున్న రెవరెండ్ సైమన్

అనంతపురం కల్చరల్: విశ్వాసంతోనే మనిషికి ఉత్తమ జీవితం అని రెవరెండ్ సైమన్ బీదర్ అన్నారు. గురువారం స్థానిక కళాకారుల కాలనీలోని రేమా చర్చిలో పెద్ద ఎత్తున సామూహిక ప్రార్థనలు జరి గాయి. రేమా చర్చి పాస్టర్ రెవరెండ్ మనుష్యే ఆధ్వ ర్యంలో 5 గంటల పాటు నిర్విరామంగా అన్యభాషల ప్రార్థనలు జరిగాయి. ఏపీ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర చోట్ల నుంచి వచ్చిన దైవజనులు బైబిల్ వాక్యాన్ని విని పించారు. పాస్టర్ అనిల్ వాక్యోపదేశంతో ప్రారంభమై పలువురు పాస్టర్లు రవికుమార్, సల్మాన్, వరదరా జులు, మంజునాథ్ తదితరులు సామూహిక ప్రార్థ నలు చేయించారు. యూదుల పద్ధతుల్లో కొమ్ము, బూర ఊదుతూ సాగిన భక్తిగీతాలాపనలు, కోయర్ బృందాల జీసెస్ పాటలు అంద రినీ ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు రెవరెండ్ మనుష్యే మాట్లాడుతూ ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి, మంత్రుల కోసం ప్రత్యేకంగా ప్రార్థిం చామని తెలిపారు. దేశం సుభిక్షంగా ఉం టేనే అందరం ఆనందం గా ఉండగలమన్నారు. చివరగా మణిపూర్‌లో శాంతి నెలకొనడానికి నిత్యం అందరి ఇంట ప్రార్థనలు చేయాలని సూచించారు.

సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం

అనంతపురం: వర్సిటీల్లో ఏళ్ల తరబడి అపరిష్కృత సమస్యలను పరిష్కరించి .. ప్రొఫెసర్లకు దన్నుగా నిలుస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని జేఎన్‌టీయూ అనంతపురం అధ్యాపకుల సంఘం అధ్య క్షుడు డాక్టర్ మాధవి, డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. వర్సిటీలలో పని చేస్తున్న బోధనా సిబ్బంది తమ ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకునేందుకు జీఓ 20 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడం సంతోషంగా ఉంద న్నారు. ఈ నిర్ణయం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకూ , ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో పని చేస్తున్న , పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్లు అందరికీ తమ ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకోవడానికి వీలు కల్పించా రన్నారు. వర్సిటీల్లో చేరడానికి ముందు, ఇతర కళాశాలలో అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని పదోన్నతి కల్పించేలా జీఓ నంబర్ 20లో మార్గ దర్శకాలు రూపకల్పన చేశారన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రిన్సిపల్ సెక్ర టరీ శ్యామలారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే హేమచంద్రా రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

ఆదర్శ జీవితాలను చూపిన దార్శనికుడు

• నీలం రమేష్‌రెడ్డి సంస్మరణ సభలో వక్తలు



మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి సతీమణి మాధవి

రాప్తాడురూరల్: నీలం రమేష్‌రెడ్డి అధ్యాపకు డిగా విద్యార్థుల్లో నిరంతర స్ఫూర్తిని నింపార ని, ఆదర్శ జీవితాలను చూపిన దార్శనికుడని వక్తలు కొనియాడారు. ఆర్ట్స్ కళాశాలలో రాజనీతి శాస్త్ర లెక్చరర్‌గా పనిచేసి అకాల మరణం పొందిన నీలం రమేష్ రెడ్డిని స్మరిం చుకుంటూ పూర్వ విద్యార్థులు గురువారం ఆర్ట్స్ కాలేజీ డ్రామా హాల్‌లో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి సభకు అధ్యక్షత వహించగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రమేష్ రెడ్డి ఒక ఆదర్శప్రాయమైన జీవితాన్ని విద్యా ర్థులకు చూపించారని తెలిపారు. రేపటి భవిష్యత్తును దర్శించే ఒక సుగుణాన్ని నేర్పా రన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగస్వామి మాట్లాడుతూ విద్యార్థుల హృదయాల్లో ఇంత గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న లెక్చరర్‌ను తన మిత్రుడు అని చెప్పుకోవడం గర్వంగా ఉం దన్నారు. డిగ్రీ అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ అధ్యా పకుల సమస్యలపై చేయాల్సిన పోరాటాలకు మార్గ మార్గదర్శకత్వం వహించారన్నారు. వెన కుండి మమ్మల్ని నడిపారని గుర్తు చేశారు. రమేష్‌రెడ్డి సతీమణి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు ఎంత స్ఫూర్తిగా నిలిచారో , భార్యగా, స్త్రీగా నాకూ అంతే మార్గదర్శకత్వం వహించారన్నారు. స్త్రీలను కూడా పురుషులతో సమానంగా గౌరవించే విశిష్ట లక్షణాన్ని రమేష్ రెడ్డిలో చూశామన్నారు. పూర్వ విద్యార్థులు రాధాకృష్ణ, యమున మాట్లాడారు. కార్య క్రమంలో ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాళ్లు మురళీధర్, జనార్దన్‌రెడ్డి, వెంకట శివారెడ్డి, అధ్యాపకులు రామకృష్ణారెడ్డి, జయప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై రుక్మిణీ పాండురంగస్వామి



గరుడ వాహనంపై రుక్మిణీ పాండురంగ స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

పామిడి: పట్టణంలో డబ్బేదార్ ఫిర్కా, రం గసుబే ఫిర్కా ఆధ్వర్యంలో రుక్మిణీ పాండు రంగస్వామి ఆషాఢ మాస బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈసంద ర్భంగా స్థానిక పెద్ద, చిన్న విఠోబ దేవాల యాల్లో రుక్మిణీ పాండురంగస్వామి దేవతా మూర్తుల విగ్రహాలను శోభాయానంగా అలం కరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు దేవ తామూర్తులను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దిండి భజనల నడుమ రుక్మిణీ పాండురంగస్వామి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఉంచి నగర ప్రదర్శన గావించారు. అనంతరం ఆలయం లో స్నపన తిరుమంజనం నిర్వహించారు. మంత్రపుష్ప మంగళహారతి అనంతరం భక్తా దులకు తీర్థప్రసాదాలు అందించారు.

3న అన్నాభిషేకం

తాడిపత్రి అర్బన్: అషాఢ శుద్ధ పౌర్ణమి సందన కభంగా స్థానిక శ్రీబుగ్గ రామలింగేశ్వరునికి అన్నాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ పీవీఎస్ ఆంజనేయులు గురు వారం ఓ ప్రకటనలో తెలిపారు.



